ప్రకాశం జిల్లా తేది:30.08.2024

**కేసుల ఛేదనలో విశేష ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలు అందచేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలందించేలా మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి: జిల్లా ఎస్పీ గారు**

**విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చే సిబ్బందికి ఖచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుంది: జిల్లా ఎస్పీ గారు**

జిల్లా ఎస్పీ గారి మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా మరియు అమ్మకాలకు అడ్డుకట్ట వేయుట, రాబరీలు, బైక్స్ మరియు ఎలక్ట్రిక్ మోటర్లు దొంగతనాల కేసులను ఛేదించుటలో విశేష ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేసారు.

1.తేదీ 28.08.2024న ఒంగోలులోని సీతారాంపురం కొండమీద గల రామాలయం సమీపంలో 4 సంచుల్లో గంజాయి కల్గి ఉన్న నలుగురు పాత ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారిపై Cr.No.207/2024 u/s 8(C) r /w 20 (b)(ii)(B), NDPS Act ప్రకారం కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 20kgs గంజాయి అలాగే వారిలో Cr.No.187/2024 U/s 106 BNS కేసులో నిందితుడైన ఒక వ్యక్తి వద్ద నుండి 2,80,000/- విలువగల 55 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం చేసుకొనుటలో ప్రతిభ చూపిన ఒంగోలు 1 టౌన్ ASI కె.సురేష్ బాబు, HCలు ఎం.సాయి కృష్ణ, జి.విజయ్ కుమార్ మరియు PC ఎం.అనిల్ లను

2) ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి తేదీ 27.08.2024న టంగుటూర్ పిఎస్ పరిధిలో NH-16 సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 21 కేజీల గంజాయి మరియు రెండు ఆటోలు పోలీసులు స్వాధీనం చేసుకొనుటలో అప్రమత్తంగా వ్యవహరించిన S. కొండ సీఐ Ch.హాజరత్తయ్య, టంగుటూర్ఎస్సై U. పున్నా రావు, కానిస్టేబుళ్ళు P. రవి కుమార్, Y.V. రమణయ్య లను

3) తేదీ:16.06.2024న ఒంగోలులోని MS కళ్యాణ మండపం వద్ద ఫంక్షన్ లో ఒక్క బాలుడిని (7 yrs) ఓ గుర్తుతెలియని వ్యక్తి బిల్డింగ్ పైకి తీసుకొని వెళ్లి, బెదిరించి బంగారు ఆభరణాలు దోచుకుపోయి వాటిని మరొక వ్యక్తి వద్ద పెట్టి డబ్బులు తీసుకున్న ఘటనపై ఒంగోలు వన్ టౌన్ పీఎస్ లో Cr.No.145/2024 u/s 392 IPC ప్రకారం నమోదైన కేసులో ఇద్దరు నిందితులకు అరెస్ట్ చేసి వారి నుండి సుమారు Rs.2,00,000/- విలువ గల బంగారు ఆభరణాలు రికవరీ చేయుటలో ప్రతిభ చూపిన CCS పీఎస్ ASI టి.బాలాంజనేయులు, HC Sd. అన్వర్ బాషా, PCలు సిహెచ్. అంజి బాబు, పి.రఘు లను

**4) కురిచేడు మండల పరిధిలోని పంట పొలాల్లో వరుసగా ఎలక్ట్రికల్ మోటర్లు దొంగిలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి సుమారు రూ.2,40,000 విలువ గల 6 మోటర్లు, ఒక బైక్ రికవరీ చేయుటలో చాకచక్యంగా వ్యవహరించిన కురిచేడు SI బి.శ్రీకాంత్, HC ఎం.శ్రీనివాస్, PC బి.విజయ్‌కుమార్ లను**

**5) తేదీ 29.08.2024న కనిగిరి పిఎస్ లో నమోదైన Cr. No. 210/2024 u/s 303(2) BNS కేసుపై దర్యాప్తు చేపట్టి పలు జిల్లాల్లో వరుస మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్- జిల్లా దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు Rs.23, 00,000/- విలువ గల 28 బైకులు రికవరీ చేయుటలో కీలకంగా వ్యవహరించిన కనిగిరి SI టి.త్యాగరాజు, HC ఎ.శ్రీనివాసులు, PCలు ఓ. శోభన్ బాబు, జి.వి శివ కుమార్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంసాపత్రాలను (GSE) అందజేశారు.**





